1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 7 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 7 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-

# మెట్రోకు గ్రీన్ సిగ్నల్

కేంద్ర మంత్రితో చర్చలు ఫలప్రదం

సీఎం చంద్రబాబు

ఏపీకి సహకరిస్తున్నారంటూ కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలిపిన చంద్రబాబు

ఏపీకి కేంద్రమంత్రి సహకరిస్తున్నారన్న చంద్రబాబు

మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదమయ్యాయని వెల్లడి

సామాజిక, ఆర్థిక, అభివృద్ధి ప్రాజెక్టుల గురించి చర్చించినట్లు వెల్లడి



**దిల్లీ**

ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తున్నందుకు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్ట్ పెట్టారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర మంత్రి ఖట్టర్‌తో సమావేశమయ్యారు. అనంతరం ఆయన సామాజిక మాధ్యమంలో ఈ విషయాన్ని తెలియజేశారు. విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదం అయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. దిల్లీ పర్యటనలో భాగంగా గురువారం సాయంత్రం కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో సీఎం సమావేశమయ్యారు. రాష్ట్ర సామాజిక, ఆర్థిక, అభివృద్ధి ప్రాజెక్టుల గురించి చర్చించి నట్టు సీఎం తెలిపారు. ఇది రాష్ట్ర ఆర్థిక ప్రగతికి దోహద పడుతుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఏపీకి సహకరిస్తున్నందుకు ఖట్టర్‌కు చంద్రబాబు ధన్యవాదాలు - మిగతా3లో



## మన దేశం అభివృద్ధి చెందాలంటే

# ఇలా చేయాలి..

మొదట ముంబాయిలో రెండో చర్చ విశాఖలో నిర్వహించాం

విశాఖలో బడ్జెట్‌పై వివిధ వర్గాల ప్రజలను కలసి వారి సలహాలు, సూచనలు తీసుకున్నాం

**విశాఖపట్నం**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, వివిధ వ్యాపార వర్గాలు కేంద్ర బడ్జెట్‌పై పోస్ట్ బడ్జెట్ చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత దేశవ్యాప్తంగా చర్చలు నిర్వహిస్తున్నామన్నారు. మొదట ముంబాయిలో రెండో చర్చ విశాఖలో నిర్వహించామన్నారు. విశాఖలో బడ్జెట్‌పై వివిధ వర్గాల ప్రజలను కలసి వారి సలహాలు, సూచనలు తీసుకున్నామని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్‌కి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వంగా కాకుండా తమ బాధ్యతగా సహకారం అందిస్తున్నామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఎక్కువ మొత్తం కేటాయించినట్లు తెలిపారు. స్టీల్ ప్లాంట్‌ను పునరాభివృద్ధి చేయడానికి 11 వేల కోట్లు సహకారం అందిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అమరావతి రాజధానికి కూడా సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రం కలిసి చేస్తున్న అన్ని ప్రాజెక్టులకు లోటు లేకుండా కేటాయింపులు చేస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక సమస్యల వలన పోలవరం - మిగతా3లో

## భారత్‌పై విధిస్తున్న సుంకాల మీద చర్చించేందుకు గోయల్ అమెరికా వెళ్లారు

అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో గోయల్ చర్చిస్తున్నారన్న నిర్మలా సీతారామన్

భారత్ ఎగుమతులను దృష్టిలో పెట్టుకొని చర్చలు జరుపుతున్నట్లు వెల్లడి

మనం వినియోగించుకునే వాటికే పన్నులు చెల్లిస్తామన్న ఆర్థికమంత్రి



## ఇంటర్మీడియట్ బోర్డులో

# సంస్కరణలు

మంత్రి నారా లోకేష్ కీలక వ్యాఖ్యలు

**అమరావతి**

కళాశాల విద్యార్థుల ఆత్మహత్యలపై శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు ప్రశ్నించారు. వారి ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. విద్యాసంస్థల్లో పిల్లలు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని అన్నారు. పలు సమస్యలతో పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. ర్యాగింగ్, ఒత్తిడి, ఫీజుల చెల్లింపు వల్ల ఎక్కువగా పిల్లలు ఆత్మహత్యలకు కారణాలవుతున్నాయన్నారు. పాఠశాల విద్యలోనూ మానసికంగా వేధిస్తున్నారనే అంశాలు వెలుగులోకి - మిగతా3లో

# ప్రపంచం పోకడలపై అధ్యయనమే 'ప్రపంచ చరిత్ర'

ఆ పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదవాలి

నా తోడల్లుడు దగ్గుబాటి మా కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి

దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణలో సీఎం చంద్రబాబు



**విశాఖపట్నం**

కొన్నివేల సంవత్సరాల మానవ పరిణామ క్రమాన్ని, ప్రపంచ చరిత్రను పుస్తక రూపంలో తెలుగులో రచించడం అద్భుత ప్రయత్నం. చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలి. దగ్గుబాటి వెంకటేశ్వరావు పుస్తకం రాస్తారని నేను అనుకోలేదు. స్వతహాగా రచయిత కానటువంటి రచయిత దగ్గుబాటి వెంకటేశ్వరరావు. ఎవరూ రాయని విధంగా పుస్తకాన్ని రాశారు. ప్రతి ఇల్లు, ప్రతి లైబ్రరీలో ప్రపంచ చరిత్ర పుస్తకం ఉండాలి. సమయం దొరికినప్పుడు నేను కూడా ఈ పుస్తకం పూర్తిగా చదువుతాను. నాటి ఆచారాలు, ఆహారపు అలవాట్లు, వ్యవసాయం వంటి అంశాలను పుస్తకంలో పొందుపరిచారు. లోతుకు వెళ్లి, సాధించాలనే తపన ఉంటేనే పుస్తకం రాయడం సాధ్యం అవుతుంది. యుద్ధాలు, సామ్రాజ్యాల ఆవిర్భావం, మత పెద్దల పెత్తనాలు, ఖండాల విభజన, బానిస వ్యవస్థ, అభివృద్ధి.. ఇలా ఏ విషయాన్ని వదిలిపెట్టకుండా ఈ పుస్తకంలో వెంకటేశ్వరావు ప్రస్తావించారు. భాష కళలు, వాస్తు, శిల్పం, భూ సంస్కరణలు, సామాజిక న్యాయం, - మిగతా3లో



## దిష్టిబొమ్మలుగా ఉంటే

# ప్రయోజనం ఏంటి..

- ఎంపీల సంఖ్యపై అన్ని రాజకీయ పార్టీలతో కలిసి పోరాటం
- టీవీకే అధ్యక్షుడు విజయ్ ప్రకటన
- భారత రాజ్యాంగంలోని 84వ ఆర్టికల్ సవరణ మేరకు లోక్‌సభ సీట్ల పునర్విభజనను 2026 వరకు నిలుపుదల చేసారు.
- ఆ తర్వాత పునర్విభజనపై కేంద్రం దృష్టిసారించే అవకాశం ఉంది

# గట్టిగా గళం వినిపించండి

- పార్లమెంట్ సమావేశాలు ఆరంభం కానున్న తరుణంలో వైఎస్సార్‌సీపీ ఎంపీలకు వైఎస్ జగన్ దిశా నిర్దేశం
- పోలవరం ప్రాజెక్టు ఎత్తు. విశాఖ స్టీల్ ప్లాంట్..మిర్చికి మద్దతు ధర. వన్ నేషన్ వన్ ఎలక్షన్, రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ.. ఇంకా పలు అంశాలపై సమావేశంలో చర్చ



**తాడేపల్లి**

ఈనెల 10వ తేదీ నుంచి పార్లమెంటు మలి విడత బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో పార్టీకి చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో సమావేశమయ్యారు. ఉభయ సభల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రస్తావించాల్సిన అంశాలపై పార్టీ ఎంపీలకు వైఎస్ జగన్ దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, రాష్ట్ర సమస్యలపై పార్లమెంటు ఉభయ సభల్లో పార్టీ ఎంపీలు గట్టిగా గళం వినిపించాలని సమావేశంలో వైఎస్ జగన్ ఆదేశించారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడం కోసం పార్లమెంటు ఉభయ సభల్లో లేవనెత్తాల్సిన అంశాలపై - మిగతా3లో



## ఉదయనిధిపై కొత్త కేసులు

# నమోదు చేయొద్దు

- సనాతన ధర్మంపై ఆయన చేసిన వ్యాఖ్యలకు గానూ కొత్త కేసులు ఏవీ నమోదు చేయొద్దని సర్వోన్నత న్యాయస్థానం తాజాగా ఆదేశాలు
- 'సనాతన ధర్మం'పై ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే.
- వివిధ రాష్ట్రాల్లో తనపై నమోదైన బహుళ ఎఫ్ఐఆర్‌లను ఏకీకృతం చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు

# గట్టిగా గళం వినిపించండి

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సమావేశంలో చర్చ జరిగింది. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టు కాగా, ఆ ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తు ఎంతో కీలకమని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. అలాంటి ప్రాజెక్టు ఎత్తు తగ్గింపు అన్నది రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర విఘాతం అని, కేంద్ర క్యాబినెట్‌లో ఇద్దరు టీడీపీ మంత్రులు ఉన్నా, వారు పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించకపోవడం దారుణమని ఆయన అన్నారు. కాగా, రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా, రాష్ట్ర ప్రయోజనాల విషయంలోనూ టీడీపీ ఎంపీలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని సమావేశంలో వైయస్సార్సీపీ ఎంపీలు ప్రస్తావించారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా ముందుకు వెళ్లేందుకు తాము వెనకాడ్డం లేదని, టీడీపీ ఎంపీలతో కలిసి ప్రధాని సహా కేంద్రంలో సంబంధిత మంత్రులను కలవాలని కూడా ప్రతిపాదించామని, కానీ టీడీపీ ఎంపీలు ముందుకు రాలేదని వైఎస్సార్‌సీపీ ఎంపీలు వెల్లడించారు. పోలవరం ఎత్తు విషయంలో రాష్ట్రం తరఫున పార్లమెంటులో గట్టి పోరాటం చేయాలని, ఈ విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని పార్టీ ఎంపీలను వైఎస్ జగన్ ఆదేశించారు.

**విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఎలాగైనా కాపాడుకోవాలి..**

అలాగే ఆంధ్రుల హక్కుగా, ఎన్నో త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఎలాగైనా కాపాడుకోవాలని, ఆ సంస్థ ప్రైవేటీకరణ జరగకుండా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలకు వ్యతిరేకంగా పార్టీ ఎంపీలు పోరాడాలని వైఎస్ జగన్ నిర్దేశించారు. నియోజకవర్గాల పునర్విభజనపై రకరకాలుగా చర్చ జరుగుతోందని, దీని వల్ల ఉత్తరాదిలో పెరిగనట్లుగా దక్షిణాదిన సీట్లు పెరగవన్న ప్రచారం సాగుతోందని సమావేశంలో ఎంపీలు వెల్లడించారు. దీనిపై స్పందించిన వైఎస్‌జగన్, నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్రం నుంచి స్పష్టత వచ్చేలా పార్లమెంటలో ప్రస్తావించాలని సూచించారు

**బ్యాలెట్ విధానంలో ఎన్నికల కోసం డిమాండ్ చేయండి**

వన్ నేషన్. వన్ ఎలక్షన్’పై ఈ సమావేశాల్లో చర్చకు వచ్చే అవకాశం ఉందని గుర్తు చేసిన ఎంపీలు.. ఒకేసారి కేంద్రం, రాష్ట్రంలో జరిగే ఎన్నికలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన వైఎస్ జగన్.. కేంద్రం, రాష్ట్రంలో ఒకేసారి ఎన్నికలు జరిగితే, ఈవీఎంలు కాకుండా బ్యాలెట్ విధానంలో ఎన్నికల కోసం



డిమాండ్ చేయాలని నిర్దేశించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పుడు బ్యాలెట్ విధానంలోనే ఎన్నికలు నిర్వహిస్తున్నారని, మొదట్లో ఈవీఎంలతో పోలింగ్ నిర్వహించిన దేశాలు కూడా, ఆ తర్వాత బ్యాలెట్ విధానానికి మళ్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

**ప్రజారోగ్య రంగంపై పార్లమెంట్‌లో ప్రస్తావించండి**

నిరుపేదలకు వైద్య విద్యను మరింత అందుబాటులోకి తెచ్చేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం మొదలు పెట్టగా, వాటిలో పూర్తైన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దిశలో చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై సమావేశంలో ఎంపీలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజారోగ్య రంగంపై సీఎం చంద్రబాబు కత్తికట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని ఎంపీలు ప్రస్తావించగా, ఈ అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావించాలని వైఎస్ జగన్ ఆదేశించారు.

**పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తున్నారు..**

పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తేవడంతో పాటు, ప్రతి జిల్లాలో పేదలకు అత్యాధునిక వైద్యాన్ని ఉచితంగా అందించే ఉద్దేశంతో కొత్త మెడికల్ కాలేజీలు తీసుకొచ్చామని వైఎస్ జగన్ వెల్లడించారు. ఎన్నో వ్యవప్రయాసలకోర్చి, అన్ని రకాలుగా నిధులు, భూములు సేకరించి కాలేజీలను నిర్మించామని, కానీ ఈరోజు వాటిని ప్రైవేటుపరం చేస్తూ మంచి ఉద్దేశాలను నీరు గారుస్తున్నారని, అందుకే ఈ అంశాన్ని పార్లమెంటులో గట్టిగా ప్రస్తావించాలని స్పష్టం చేశారు వైఎస్ జగన్.

**వైఎస్ జగన్ భద్రతపై ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టిన ఎంపీలు**

వైఎస్ జగన్ భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, సీఎం చంద్రబాబు అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా తప్పు బట్టిన ఎంపీలు.. మాజీ ముఖ్యమంత్రిగా, జడ్ ప్లస్ కేటగిరీలో ఉన్న నేతకు తగిన భద్రత కల్పించడం లేదని ఆక్షేపించారు. జగన్‌గారి గుంటూరు మిర్చి యార్డు సందర్శన సమయంలో, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయకపోవడాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ విషయాన్ని అంత తేలిగ్గా విడిచి పెట్టబోమన్న వారు, ప్రజా నాయకుడిగా ఉన్న జగన్ ప్రజల్లోకి వెళ్లకుండా నిరోధించడానికి, ఆయనకు భద్రతా సమస్యలు సృష్టించడానికి ఇలాంటి చర్యలకు దిగుతున్నారని దుయ్యబట్టారు. అందుకే ఈ విషయాన్ని కూడా పార్లమెంటులో గట్టిగా లేవనెత్తుతామని వైఎస్సార్‌సీపీ ఎంపీలు వెల్లడించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (వైఎస్సార్‌సీపీ) నేత వై.వీ.సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ లోక్‌సభ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ నాయకుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్‌తో పాటు, ఎంపీలు గొల్ల బాబూరావు, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, ఎం.గురుమూర్తి, తనూజారాణి, రఘునాథరెడ్డి ఇంకా పార్టీ స్టేట్ కో%–%ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రపంచం పోకడలపై అధ్యయనమే ‘ప్రపంచ చరిత్ర’

-మొదటిపేజీ తరువాయి

భూస్వామ్య వ్యవస్థ, రాజులతో పాటు ఏపీలో ప్రజాపాలన గురించి కూడా వివరించారు. అచ్చుయంత్రం, సాంకేతిక విప్లవం, భవిష్యత్తులో ఏం జరుగుతోందో కూడా ముందుగానే ఊహించి తెలిపారు. ఇలాంటి మంచి పుస్తకం రాసిన వెంకటేశ్వరావును అభినందిస్తున్నాను. పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆత్మీయ సమ్మేళనంగా ఉంది. మా కుటుంబం నుంచి మంచి రచయిత అధ్యయనం చేసి పుస్తకాన్ని సమాజానికి అందించారు’ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మాజీమంత్రి, ఎంపీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు నాకు తోడల్లుడు. మా కుటుంబంలో ఒక విశిష్టమైన వ్యక్తి. ప్రతి అంశాన్ని లోతుగా ఆలోచిస్తారు. మేమిద్దరం ఒక స్ఫూర్తినిచ్చే ఎన్టీఆర్ దగ్గర ఓనమాలు నేర్చుకున్నాం. ఎన్టీఆర్ మాకు అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించేవారం. వెంకటేశ్వరరావు డాక్టరు... డాక్టరు చేశాక ప్రాక్టీస్ చేయాలి. కానీ మంత్రిగా ఉండి డాక్టర్‌గా ప్రాక్టీస్ చేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా పనిచేశారు. అందరం ఏదో ఒకచోట తిరగాలని అనుకుంటాం గానీ పుస్తకం రాయాలని అనుకోం. మా కుటుంబంలో వెంకటేశ్వరరావు రిలాక్స్‌గా, జోవియల్‌గా ఉంటారు. ఇటీవల నన్ను కలిసినప్పుడు ఆయన్ను చూసి కొన్ని అనుమానాలను గురించి ప్రస్తావించాను. ఏ విధంగా సమయం గడిపి సంతోషంగా ఉంటున్నారని ప్రశ్నించాను. దానికి వెంకటేశ్వరరావు సమధానం చెప్తూ....ఉదయం బ్యాడ్మింటన్ ఆడుతాను, పిల్లలతో కాసేపు ఆడుకోవడం, స్నేహితులతో మాట్లాడటం, సాయంత్రం ఇంట్లో పిల్లలకు కథలు చెప్పి నిద్రపోతానని చెప్పారు. పేకాట కూడా ఆడతానని చెప్పారు. ఇప్పటికి వెంకటేశ్వరావు 5 పుస్తకాలు రాశారు. మొదటి పుస్తకం ఒక చరిత్రలో కొన్ని నిజాలు అని




రాశారు. తర్వాత తెలుగువారి చరిత్ర–వేర్పాటువాదం, ప్రపంచతత్వం–నాయకత్వం, ప్రపంచ దేశాలు–పాలనా వ్యవస్థల అనే పుస్తకాలు రచించారు. ఇప్పుడు ప్రపంచ చరిత్ర పుస్తకం రాశారు. అగ్రదేశాలన్నీ యువరక్తం లేక బాధపడుతున్నాయి. టెక్నాలజీ ఉంది.. కానీ ఆపరేట్ చేసే మనుషులు లేని పరిస్థితి తలెత్తింది. కానీ భారతదేశం అదృష్టదేశం. మన దేశానికి కావాల్సినంత యువశక్తి ఉంది. చరిత్రను సృష్టించే అదృష్టం భారతదేశానికి వచ్చింది.’ అని సీఎం చంద్రబాబు అన్నారు.

**వెంకయ్యనాయుడులో పవర్, పంచ్‌లు తగ్గలేదు**

‘1978లో నేను, వెంకయ్య నాయుడు ఎమ్మెల్యేలుగా మొదటిసారి గెలిచాం. అప్పటికీ ఇప్పటికీ ఆయన పవర్ తగ్గలేదు... పంచులు పెరుగుతున్నాయి. ఎప్పుడూ అచ్చతెలుగులో మాట్లాడుతుంటారు. చిన్నకుంటుంబలో పుట్టి అంచలంచలుగా ఎదిగి ఉపరాష్ట్రపతి అయ్యారు. గీతం యూనివర్సిటీని గతంలో కూల్చాలని చూశారు. ఎంవీవీస్ మూర్తి ఒక చరిత్ర సృష్టించారు. గీతం యూనివర్సిటీని ఎందుకు నెలకొల్పాల్సి వచ్చిందని ఒకసారి అడిగాను. మా రెండో అబ్బాయికి కాలేజీలో సీటు ఇవ్వలేదు... అందుకే మంచి వ్యవస్థను పెడతాను అని ఛాలెంచ్ చేసి గీతం యూనివర్సిటీని పెట్టానని ఆయన నాకు చెప్పారు.’ అని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. రాష్ట్రాభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహకరిస్తున్నా రు.’ అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలు

-మొదటిపేజీ తరువాయి

వస్తున్నాయని చెప్పారు. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. స్కూళ్లలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు. పిల్లల్లో విద్యాపరంగా ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలు తీసుకువస్తున్నామని తెలిపారు. ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంటుందన్నారు. ఆత్మహత్యలపై నివారణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలపైనా ఉందని చెప్పారు. ఆత్మహత్యల విషయమై ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందన్నారు. ప్రభుత్వం కంటే ప్రైవేటు విద్యాసంస్థలు బాగుంటాయనే ప్రచారం బయట ఉందని.. ఇది సరైనది కాదని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలకు 12 లక్షల మంది పిల్లలు దూరమయ్యారని అన్నారు. చాలా మంది ప్రైవేటు విద్యా సంస్థలవైపు వెళ్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, టీచింగ్ స్టాఫ్ పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.



## విశాఖ, విజయవాడ మెట్రోకు గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. విశాఖ పర్యటన ముగించుకొని నేరుగా దిల్లీ వెళ్లిన సీఎం.. కేంద్రమంత్రితో సుమారు అరగంట పాటు చర్చలు జరిపారు. ఈ రాత్రికి దిల్లీలోనే బస చేయనున్నారు. విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదమయ్యాయని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర సామాజిక, ఆర్థిక, అభివృద్ధి ప్రాజెక్టుల గురించి కేంద్ర మంత్రితో చర్చించినట్లు తెలిపారు. ఇది రాష్ట్ర ఆర్థిక ప్రగతికి దోహదపడుతుందని ఆయన వెల్లడించారు. విశాఖ పర్యటన ముగిసిన తర్వాత చంద్రబాబునాయుడు నేరుగా ఢిల్లీకి వెళ్లారు. కేంద్ర మంత్రితో అరగంటపాటు సమావేశమయ్యారు. చంద్రబాబునాయుడు ఈ రోజు రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్నారు.

## మన దేశం అభివృద్ధి చెందాలంటే ఇలా చేయాలి..

-మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందని కామెంట్స్ చేశారు. విభజన సమయంలో పోలవరం పూర్తి చేస్తామని హామీ ఇచ్చామని, ఖచ్చితంగా పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రూ. 12 లక్షల వరకు టాక్స్ కట్టే అవకాశం లేకుండా వెసులుబాటు ఇచ్చామన్నారు. సర్వీస్ సెక్టార్‌లో నిర్దిష్టమైన ఆదాయం వస్తుందని, ఇతర దేశాలు తరహాలో మన దేశం అభివృద్ధి చెందాలి అంటే ఆదాయ వనరులు పెంచుకోవాలని సూచించారు.

**నీటి కష్టాలు నాకు తెలుసు..**

ఈ క్రమంలోనే తాను పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో నివసించి అక్కడ నీటి కష్టాలు అనుభవించినట్లు తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా నేరుగా ఇంటికి మంచినీరు ఇచ్చే బృహత్తర ప్రాజెక్టును చేపడుతున్నామన్నారు. ఆత్మ నిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా లాంటి కార్యక్రమాలు చేపట్టకపోతే వినాయక చవితికి విగ్రహం తయారుచేసే మట్టిని కూడా ఇతర దేశాల నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చేదన్నారు.

**సుంకాలు పెరిగే అవకాశం**

విశాఖకు సమీపంలో ఫార్మా రంగం అభివృద్ధికి బల్క్ డ్రాగ్ పరిశ్రమలు విస్తృత పరిచామన్నారు. అయితే, అమెరికా అధ్యక్షుడు నిర్ణయంతో సుంకాలు పెరిగే అవకాశం ఉందన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లి అక్కడ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారని తెలిపారు. అమెరికా సుంకాల పెంపు ప్రభావం మన దేశ ఆర్థిక స్థితిపై పడుతుందని వివరించారు. నూతన పద్ధతుల ద్వారా ఆదాయ పన్ను చెల్లింపు విధానం అనేది పన్ను చెల్లింపుదారులకు సులభతరమైన మార్గంగా చేయడం జరిగిందన్నారు. 9 కోట్ల మంది రిటర్న్ ఫైల్ చేస్తే, మూడు కోట్ల మంది మాత్రమే పన్ను చెల్లిస్తున్నారని తెలిపారు. కొత్త పన్ను వెసులుబాటు ద్వారా ఈ సంఖ్య మరింత తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## వివేకా హత్య కేసు

## మరో సాక్షి మృతి

**కడప :** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరో ప్రధాన సాక్షి చనిపోయారు. వివేకా ఇంటి వాచ్‌మెన్ రంగన్నఅనారోగ్యంతో బాధపడుతూ కడప రిమ్స్ ఆస్పత్రిలో చనిపోయారు. వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు రంగన్న ఇంటి వాచ్ మెన్ గా ఉన్నారు. ఈ కేసులో పలుమార్లు రంగన్నను సీబీఐ అధికారులు ప్రశ్నించి స్టేట్ మెంట్ నమోదు చేశారు. వివేకా ఇంటి వాచ్ మెన్ రంగన్నను మొదట ఎవరూ పట్టించుకోలేదు కానీ..సీబీఐకి ఆయన ఇచ్చిన వాంగ్మూలం మాత్రం సంచలనం సృష్టించింది. ఎర్రగంగిరెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి కలిసి వివేకను హత్య చేశారని 164 స్టేట్‌మెంట్‌లో రంగన్న చెప్పారు. ఏ 1 నింది?తుడు దస్తగిరి అప్రూవర్‌గా మారాడు. ఇదే కేసులో నిందితుడుగా ఉన్న కల్లూరు గంగాధర రెడ్డి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. శ్రీనివాసరెడ్డి మరో అనుమానితు? కూడా అనుమానాస్పదంగా చనిపోయారు. మృతదేహానికి కుట్లు వేసిన..వేయించిన వైద్యులు ఈసీ గంగిరెడ్డి, వైఎస్ అభిషేక్ రెడ్డి కూడా చనిపోయారు. ఇప్పుడు రంగన్న కూడా చనిపోవడంతో సాక్షులంతా వరుసగా చనిపోతున్నారన్న అభిప్రాయం ఏర్పడుతోంది. వివేకా హత్య కేసులో ప్రత్యక్ష సాక్షి కావడం వల్ల ఆయనకు 1+1 భద్రత కల్పించారు. కీలక సాక్షులంతా చనిపోతున్నా..కేసుల్లో మాత్రం అడుగు ముందుకు పడటం లేదని ఆరు నెలల్లో కేసు విచారణ పూర్తి చేయాలని వైఎస్ సునీత ఇటీవల తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. సునీత దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన ప్రత్యేక ధర్మాసనం విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ కేసు సీబీఐ కోర్టుకు బదిలీ అయి రెండేళ్లయినా విచారణ ప్రారంభంకాలేదని . అందువల్ల 6 నెలల్లో విచారణ పూర్తయ్యేలా ఆదేశాలివ్వాలంటూ సునీతారెడ్డి పిటిషన్లో కోరారు. ఈ కేసు విచారణ జరగకుండా నిందితులు ప్రయత్నిస్తున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది ఎస్.గౌతం వాదనలు వినిపించారు. ప్రస్తుతం ఇంకా కోర్టు నుంచి కాగితాలు తీసుకునే దశలోనే ఉన్నారని సునీత వాదిస్తున్నారు. దాదాపు 13 లక్షల ఫైళ్లు ఉండగా అందులో 13,000లు కూడా తెరవలేదన్నారు. ఇంత ఆలస్యంగా ఉంటే కేసు విచారణ ఏళ్లు పడుతుందన్నారు. ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధుల కేసులపై ప్రత్యేక విచారణ చేపట్టేలా చూడాలంటూ సుప్రీంకోర్టు అన్ని హైకోర్టులకు ఆదేశాలు జారీ చేసింది ప్రధాన న్యాయమూర్తితో కూడిన ప్రత్యేక ధర్మాసనం ప్రజాప్రతినిధుల కేసుల పురోగతిని పర్యవేక్షిస్తోందని ఈ పిటిషన్ కూడా ప్రత్యేక ధర్మాసనం ముందుంచాలని రిజిస్ట్రీని న్యాయమూర్తి ఆదేశించారు. త్వరలో ఈ పిటిషన్ విచారణకు రానుంది. 2019 ఎన్నికలకు ముందు పులివెందులలోని తన నివాసంలోనే వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. మొదట ఆయనకు గుండెపోటు వచ్చిందని... రక్తపు వాంతులు చేసుకున్నారని ప్రచారం చేశారు. అయితే ఆయనను చాలా దారుణంగా నరికి చంపారని ఫోటోలు వెలుగులోకి వచ్చాయి. దాంతో తర్వాత హత్యకేసుగా మారింది. ఈ వ్యవహారంలో ఇప్పటికీ విచారణ పూర్తి కాకపోవడం .. నిందితులు ఇంకా ధైర్యంగా బయట తిరుగుతూండటం రాష్ట్రంలో చర్చనీయాంశమవుతోంది.

## రేషన్ షాపుల్లో బియ్యం, పంచదార

**కడప :** రాష్ట్రంలో రేషన్‌కార్డు దారులకు కందిపప్పు పంపిణీ చేయడంలేదు. కేవలం బియ్యం, పంచదారతోనే సరిపెడుతున్నారని రేషన్ కార్డుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల కందిపప్పు పంపిణీలో కోత విధిస్తున్నారని ఆరోపిస్తున్నారు. గత మూడు, నాలుగు నెలల నుండి ఇదే తీరు ఉందంటున్నారు. కందిపప్పు ఇచ్చినా అరకొరగానే కొంత మందికే అందుతుందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో 1.48 కోట్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ రేషన్ కార్డులకు ప్రతినెలా రేషన్ సరుకులు అందిస్తున్నారు. బియ్యం, పంచదార, కందిపప్పు పంపిణీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆచరణలో మాత్రం పంపిణీ జరగటం లేదు. ఈనెల కూడా బియ్యం, పంచదార మాత్రమే పంపిణీ చేస్తున్నారు. కందిపప్పు లేదని, అడగొద్దని రేషన్ డీలర్లు చెబుతున్నారు.గత మూడు, నెలల నుంచి ఇదే తంతు, ఈనెల కూడా కందిపప్పు పంపిణీ లేదని రేషన్ కార్డుదారులు అసంతృప్తితో ఉన్నారు. కందిపప్పు ఇస్తారేమోనని ప్రతి నెలా ఎదురు చూస్తున్నామని అంటున్నారు. ప్రభుత్వం బియ్యం, పంచదార, కందిపప్పు ఇస్తామని చెప్పినప్పటికీ, కేవలం బియ్యం, పంచదారే అందుతుందని వినియోగదారులు అంటున్నారు. కందిపప్పు తీసుకుని కొన్ని నెలలు అవుతోందని, ప్రతినెలా అడిగినప్పుడు కందిపప్పు లేదని సమాధానం వస్తోందని వినియోగదారులు చెబుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి బియ్యం, పంచదార మాత్రమే తమకు వచ్చిందని, వాటినే రేషన్ కార్డుదారులకు పంపిణీ చేస్తున్నామని సివిల్ సప్లై అధికారులు చెబుతున్నారు.రేషన్ కార్డు దారులకు కందిపప్పును రూ.67కు అందించేవారు. బహిరంగ మార్కెట్లో కేజీ కందిపప్పు ధర రూ.167 నుంచి రూ.180 వరకు ఉంటుంది. దీంతో పేద, మధ్యతరగతి ప్రజలు బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేసుకోలేకపోతున్నారు.

**కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు**

ఏపీలో 1.48 కోట్ల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిలో 90 లక్షల కార్డులు జాతీయ ఆహార భద్రత చట్టం కింద కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 17,941 అంత్యోదయ అన్న యోజన కార్డుదారులు, మరో 1,36,420 పీహెచ్‌హెచ్ కార్డుదారులు గత ఆరు నెలలుగా రేషన్ తీసుకోవడం లేదు. ఈ కార్డులను తొలగిస్తే రూ.90 కోట్ల వరకు ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా దాదాపు 1.60 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేసే వెసులుబాటు ఉంటుందని నిర్ణయించారు.ఇప్పటికే రాష్ట్రంలో 3.30 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అనిర్వచనీయం

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "జయహో మహిళా" ప్రత్యేక గీతాన్ని ఆవిష్కరించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 6)

మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జయహో మహిళా ప్రత్యేక గీతాన్ని గురువారం ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆవిష్కరించారు. ఈ పాట చాలా అద్భుతంగా ఉందని ప్రజా గాయకుడు నూకతోటి శరత్ బాబు, ఎడిటర్ షాన్‌లను జిల్లా ఎస్పీ ప్రశంసించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ పాటను మహిళలకు అంకితం చేస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు మన సమాజంలో ఒక అంతర్భాగమని, వారు లేనిదే మన జీవితం అసంపూర్ణమని, మహిళలు మన కుటుంబాలకు, సమాజానికి వెన్నెముక వంటివారని, మహిళలు అన్ని రంగాలలో తమదైన ముద్ర వేస్తున్నారని, వారు రాజకీయాలు, వ్యాపారం, విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణిస్తున్నారని, మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. మహిళలు తెలివితేటలతో, నాయకత్వ లక్షణాలతో సమాజానికి ఎంతో ఉపయోగపడుతు న్నారని, వారు తమ ధైర్యం, పట్టుదలతో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. మహిళలు తమ కలలను సాకారం చేసుకోవడానికి ఎంతో కృషి చేస్తున్నారని, ప్రేమ, ఆప్యాయతతో మన జీవితాలను వెలిగిస్తున్నారన్నారు. మహిళలు మన దేశానికి, మన సమాజానికి ఎంతో ఖ్యాతి తెస్తున్నారని, మనకు ఎప్పుడూ ఆదర్శంగా నిలుస్తున్నారని, మనం వారందరినీ గౌరవించాలని, వారికి అండగా నిలవాలన్నారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు, మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే అనార్థాలు, సైబర్ నేరాలు, ఆకర్షణ ప్రేమ ప్రభావాలు, చీటింగ్, బాల్య వివాహాలు, (తరువాయి 4లో...)

## ముఖ్యమంత్రి జిల్లా రాక నేపథ్యంలో

# అత్యంత పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు

### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

### ముందస్తుగా అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 6)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8వ తేదీన మార్కాపురం విచ్చేయుచున్న సందర్భంగా ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జిల్లా అధికారులు పరిశీలించారు. ఆనంతరం ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం నియమించిన ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు తెలియచేశారు. మార్కాపురం తర్లుపాడులోని అల్లూరి పోలేరమ్మ గుడి పైన ఉన్నహెలిప్యాడ్ ప్రదేశం, కార్యకర్తల సమావేశం ప్రదేశాన్ని, సభ వేదిక, పార్కింగ్ ప్రాంతాలను, సీఎం కాన్వాయ్ రూట్ మరియు చుట్టు ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎస్పీ వీఐపీల వాహనాల రాక, సభా స్థలంలో డయాస్, పార్కింగ్ ఏరియా, సీఎం ప్రవేశం, నిష్క్రమణ స్థలాలను, హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ఉన్న రూట్ ను, క్షుణ్ణంగా పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. సీఎం పర్యటన సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన భద్రతా, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, ఇతర శాఖల సమన్వయంతో అన్ని చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ఈ అంతర్జాతీయ వేడుకలలో మహిళలు ఎక్కువ మంది పాల్గొనడం జరుగుతుందని, బందోబస్తు నిమిత్తం మహిళా సిబ్బందిని నియమించడం (తరువాయి 4లో...)





# ముఖ్యమంత్రి పర్యటనలో చిన్న లోపం కూడా ఉండకూడదు

## అధికారులకు సూచించిన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురంటౌన్, మార్చి 6)

ఈ నెల 8వ తేదీన మార్కాపురంలో మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి రాష్ట్ర సాంఘీ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ ఆర్ దామోదర్, స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి సిఎం సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. సభకు హాజరయ్యే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకూ సూచించారు. ఎండ వేడిమి రోజు రోజుకు పెరుగుతుండడంతో సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చూడాలన్నారు. అధికారులు, నాయకులు సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మంత్రి అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతో కలిసి సభా స్థలి, హెలిప్యాడ్‌ను పరిశీలించారు.





# మండుతున్న ఎండలు మాడిపోతున్న ప్రయాణికులు

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 6)

బాపట్ల పట్టణానికి మణిహారం పట్టణంలోని పాత బస్టాండ్. ప్రయాణికులకు ఏ ఊరు వెళ్లాలన్న అది పాతబస్టాండ్ నుండే మొదలవుతుంది. ఒకప్పుడు ఈ ప్రాంగణం ప్రయాణీకులకు ఎంతో ఆసరాగా ఎండకు వానకు అలసట తీరే ప్రాంతంగా ఉండేది. అయితే రోడ్ల విస్తరణ దృష్ట్యా ఆప్రాంతం కాస్త బస్సులు నిలిపేందుకు మాత్రమే సరిపోతుంది. ప్రయాణికులకు మాత్రం కష్టాల ఉబిగా మారింది. మార్చి నెల మొదలులోనే ఎండలు మండిపోతున్నాయి. ప్రయాణికులు (వృద్దులు, వికలాంగులు, బాలింతలు) సైతం ఎండలో ఎండుటకుల వలె నిస్సహాయులుగా నిలుచుంటున్నారు. వారికి నిడగా చాలీచాలని రేకుల షెడ్డు కనీసం ప్రయాణికులకు మంచినీరు కూడా కరువుగా ఉందని ప్రయాణికులు చెప్పుకుంటున్నారు. రానున్న వేసవిని,ఇంకా పెరగబోయో మండే ఎండలను దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు ప్రయాణికులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తారని ప్రయాణికులు కోరుతున్నారు.







# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అనిర్వచనీయం





ఈవ్ టీజింగ్, స్వీయ రక్షణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై మరియు డయల్ 100, 112 సేవల గురించి అవగాహన కల్పించాలని మహిళా పోలీస్ లకు సూచించారు.ప్రతి గ్రామంలోనూ సీసీ, డ్రోన్ కెమెరాల ఆవశ్యకత గురించి తెలియజేస్తూ మహిళపోలీస్‌లు గ్రామ ప్రజలను మరియు వ్యాపారవేత్తలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో శాంతిభద్రతలను నెలకొల్పడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, కనిగిరి డిఎస్పీ పి సాయి ఈశ్వర్ యశ్వంత్, సీఐలు, ఎస్ఐలు, మహిళా పోలీస్‌లు, తదితరులు పాల్గొన్నారు.









## ముఖ్యమంత్రి జిల్లా రాక నేపథ్యంలో అత్యంత పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు

జరుగుతుందన్నారు. సీఎం పర్యటన నిమిత్తం పూర్తి స్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, ఎస్ఎస్‌జీ డీఎస్పీ పోతురాజు, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మార్కాపురం సీఐ సుబ్బారావు, ఎస్ఐలు, తదితరులు ఉన్నారు.



## ముఖ్యమంత్రి పర్యటనలో చిన్న లోపం కూడా ఉండకూడదు



ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోదరుడు కందుల రామిరెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, పెందుర్తి వెంకటేష్, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), స్థానిక నాయకులు వక్కలగడ్డ మల్లిఖార్జున, తాళ్ళపల్లి సత్యనారాయణ, పరమేశ్వర్‌రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు, జిల్లా అధికారులు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.



# మహిళా ఉద్యోగినులకు ఆటల పోటీలు జిల్లా నలుమూలల నుంచి పాల్గొన్న ఉద్యోగినులు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 6)**

అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు -2025 లలో భాగంగా ఏపీ యన్ జి ఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో 2వ రోజు మహిళా ఉద్యోగినులకు నిర్వహించిన ఆటల పోటీలలో జిల్లా నలుమూలల నుంచి ఉద్యోగినులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా యన్. జి. ఓ. హోమ్ లో జరిగిన పాటల పోటీలు, స్కిప్పింగ్ , ఓల్డ్ రిమ్స్‌లో త టేన్నికాయిట్, మ్యూజికల్ చైర్స్ ఫైనల్స్ నిర్వహించడం జరిగింది. పాటల పోటీలను జిల్లా మహిళా విభాగం చైర్మన్ కె. కోటేశ్వరమ్మ, కన్వీనర్ సి. హెచ్. శిరీష , జిల్లా కోచైర్మన్ భారతి, ఒంగోలు చైర్మన్ జ్యోతిలు, యస్. డి.షమ్మి, సునిలా కుమారి తదితరులు నీర్వాహకులుగా వ్యవహరించగా స్కిప్పింగ్ పోటీలకు మహిళా విభాగం నాయకులు ఐ.అరుణ ప్రణతి, యస్. గాలెమ్మ, కె.రాజేశ్వరి నిర్వాహకులుగా వ్యవహరించగా టెన్నికాయిట్ ఆటల పోటీలకు డి.జయమ్మ, యస్. స్వర్ణలత జిల్లా కోశాధికారి కె. శివకుమార్, కార్యనిర్వహక కార్యదర్శి బి ఏడుకొండలు నిర్వహించగా కార్యక్రమాన్ని ఎపి యన్ జి ఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె. శరత్ బాబు, జిల్లా కార్యదర్శి ఆర్‌సిహెచ్ కృష్ణారెడ్డి పర్యవేక్షించగా ఒంగోలు పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి మంజేష్, కార్యదర్శి షేక్ మగ్దుమ్ షరీఫ్, జిల్లా ఉపాధ్యక్షులు బి. కృష్ణ కిషోర్, రామాంజనేయులు, జిల్లా సంయుక్త కార్యదర్శులు ప్రసన్నాంజనేయ రాజు, కిరణ్, విజయ్ మహిళా విభాగం నాయుకులు రత్న రాణి, నారాయణమ్మ, అంజనా దేవి, కృష్ణ వేణి, కవిత, తులసీ, మల్లిక తదితరులు పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు 07-03-2025 శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు యన్. జి. ఓ హోంలో జరిగే అంతర్జాతీయ దినోత్సవ వేడకల సభ లో బహుమతి ప్రదానం జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, విశిష్ట అతిథులుగా జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సరియా ఏ ఆర్ దామోదర్, రిమ్స్ హాస్పిటల్ సూపరింటిండెంట్ డాక్టర్ టి. జమున ఉప రవాణా కమిషనర్ ఆర్. సుశీల, పర్యవేక్షక ఇంజనీరు డి. వరలక్ష్మి, గౌరవ అతిథులుగా దామచర్ల నాగ సత్యలత, జిల్లా యన్ జి ఓ అసోసియేషన్ అధ్యక్షులు కె. శరత్ బాబు, కార్యదర్శి ఆర్‌సిహెచ్ కృష్ణా రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్, పి. మాధవి తదితరులు పాల్గొంటారని జిల్లా మహిళా విభాగం చైర్మన్ కె కోటేశ్వరమ్మ, కన్వీనర్ సిహెచ్ శిరీష లు తెలిపారు.

# మహిళలకు రక్షణ కవచం సెల్ఫ్ డిఫెన్స్

## ప్రతి మహిళకు తమను తాము రక్షించుకోగలిగే శక్తి ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుంది

### జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్
















**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 6)**

మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో పేస్, రైజ్, క్విజ్ కాలేజీలోని సుమారు 600 విద్యార్థిలకు సెల్ఫ్ డిఫెన్స్‌పై ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మార్చి 8వ తేదీన జరగబోవు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మార్చి 1 నుంచి 7వ తేదీ వరకు మహిళా సాధికార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ మహిళా సాధికార వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల విద్యార్థినులకు ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖన పోటీలు, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. నేటి సమాజంలో మహిళలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని, మహిళలపై దాడి జరిగే సమయంలో తమను తాము రక్షించుకోవడం చాలా అవసరమన్నారు. సెల్ఫ్ డిఫెన్స్ అంటే కేవలం శారీరక శక్తి మాత్రమే కాదు, అనుకూల, ప్రతికూల సమయాల్లో ఎవరైనా దాడికి పాల్పడితే ప్రతిస్పందించే సామర్థ్యాన్ని పెంచుకోవడమన్నారు. సెల్ఫ్ డిఫెన్స్ మహిళలకు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని , మహిళలను శారీరకంగా, మానసికంగా బలంగా చేస్తుందన్నారు. మహిళలకు తమను తాము రక్షించుకోవడానికి అవసరమైన నైపుణ్యాలను అందిస్తుందన్నారు. మహిళా చట్టాలు, ఫోక్సో ఆక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుసుకొని ఉండాలని, బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, ఎదుటివారి నుండి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. స్వీయ రక్షణ నైపుణ్యాలు తెలుసుకొని ఉండాలని, మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని, స్మార్ట్ మొబైల్స్ ఎక్కువగా వాడవద్దని, మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వలన సైబర్ క్రైమ్ లాంటి నేరాలు, జరగడానికి అవకాశం ఉందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణగా మెలిగి, బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకోని జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. వారి కుటుంబసభ్యులు బైక్ మీద వెళ్లేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వెళ్ళమని చెప్పాలని జిల్లా ఎస్పీ సూచించారు. మహిళల భద్రతకు ప్రతి పోలీస్ స్టేషన్లో ప్రత్యేకమైన మహిళా సహాయ కేంద్రం ఏర్పాటు చేయడం, ఆ కేంద్రంలో మహిళ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ ఉండే విధంగా చర్యలు తీసుకున్నామని, వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు, వారు యొక్క సమస్యకు ఏ విధంగా స్పందించాలి అనే విషయాలపై సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని, మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయంకు హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ వస్తే ఏ విధంగా స్పందించాలి, అనే విషయం పై సిబ్బందికి పలు సూచనలు తెలియచేయటం జరిగిందన్నారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. మహిళలకు అవగాహన కల్పించడానికి, వారి ధైర్యాన్ని పెంచడానికి, రక్షణ గురించి ఒక అవగాహన తీసుకు రావడానికి ఉపయోగపడుతుందన్నారు. కరాటే ద్వారా తమను తాము రక్షించుకోవడం కోసం ఏపీ పోలీస్ కరాటే కోచ్ నల్లూరి మోహన్, సుబ్రహ్మణ్యం ద్వారా 10 టెక్నిక్స్ తెలిపారు. అదే విధంగా తైక్వాండోలలో కూడా తమను రక్షించుకోవడం కోసం ఎస్‌కే అబ్దుల్ సలాం మాస్టర్ , వారి విద్యార్థులు చక్కని డెమో ద్వారా ప్రదర్శించారు. ముందుగా డాన్స్ నిర్వహించారు. మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కోసం హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181, పోలీస్ హెల్ప్ లైన్:100, 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930, పోలీస్ కంట్రోల్ రూమ్: 9121102266 అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, మహిళా పియస్ సిఐ సుధాకర్, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐ సీతారామి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 6)**

యర్రగొండపాలెం వైఎస్ఆర్సిపి నాయకులు సూరే వెంకట రమేష్ మేనల్లుడి వివాహ వేడుకలలో ఎమ్మెల్యే తాటిపర్తి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. కలకాలం కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు. స్థానిక నాయకులు ఒంగోలు మూర్తిరెడ్డి, దొంత కిరణ్ గౌడ్, ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట వేడుకలు

### పూజా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు





**(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 6)**

చంద్రశేఖరపురం మండలం శీలంవారిపల్లి గ్రామంలో నూతనముగా నిర్మించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట వేడుకలు రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు ఆధ్వర్యంలో నిర్వహకులు ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ట వేడుకలలో భాగంగా గురువారం గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ వాయిద్యాలతో మేళతాళాలతో వేద పండితుల మంత్రోచ్చరణతో భగవత్ ప్రార్ధన విష్వక్సేన పూజ పుణ్యాహవచనం రక్షాబంధనం ఆచార్య యజమాని దీక్షాస్వీకరణం అజస్ర దీపారాధనం మృత్సంగ్రహణం మేదినీపూజ అంకురారోపణం నివేదన మారుతి తీర్థప్రసాద వినియోగం పూజా వైభవంగా నిర్వహించారు. వేద పండితులు అర్చకులు భక్తులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. నూతన ఆలయ ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా గురువారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేనాటి వెంకటేశ్వర్లు కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న బోయళ్ళ వరికూటి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 6)**

చంద్రశేఖరపురం గ్రామంలో రేనాటి వెంకటేశ్వర్లు కుమారుడు వివాహ వేడుకల్లో మాజీ సింగల్ విండో చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి, టిడిపి నాయకులు వరికూటి చిరంజీవి, హనుమంతరావు ఇరువురు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రేనాటి కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలోని పార్కులకు

# పూర్వవైభవం తీసుకువస్తాం

### రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 6)**

నగరంలోని అన్ని పార్కులను ఆధునీకరించి పూర్వ వైభవం తీసుకొస్తున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. గురువారం నెల్లూరు నగరంలోని ఐదవ డివిజన్ సత్యనారాయణపురంలోని ఎస్వీఆర్ పార్కు, 14వ డివిజన్ ఏసీ నగర్ లోని మాగుంట సుబ్బారామిరెడ్డి పార్కులో ఏర్పాటుచేసిన జిమ్ ఎక్విప్మెంట్, క్రీడా సామాగ్రి, అభివృద్ధి పనులను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014-19 మధ్యలో తమ ప్రభుత్వ హయాంలో నగరంలోని అన్ని పార్కులను అద్భుతంగా తీర్చిదిద్దామని, అనంతరం వచ్చిన ప్రభుత్వం పార్కులను పట్టించుకోకపోవడంతో క్రీడా సామాగ్రి, పరికరాలు పనికి రాకుండా మూలకు చేరాయని చెప్పారు. మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వ హయాంలో నగరంలోని అన్ని పార్కులను అప్గ్రేడ్ చేసి అత్యాధునిక వసతులతో చిన్నారులకు ఆనందం, ఆహ్లాదం పంచే విధంగా తయారు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే పార్కుల్లో ఏర్పాటుచేసిన క్రీడా సామగ్రితో చిన్నారులు ఆనందంగా కేరింతలు కొడుతూ ఆడుకోవడం మనసుకు చాలా సంతోషంగా ఉందని మంత్రి చెప్పారు. జూన్ 12లోగా పాఠశాలలు ప్రారంభమయ్యే సమయానికి నగరంలోని అన్ని పార్కులను కూడా అత్యాధునిక సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో గ్రీన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పార్కులను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు చర్యలు చేపట్టినట్లు మంత్రి వివరించారు. నెల్లూరు నగరంలో భూగర్భ డ్రైనేజీ, తాగునీటి కోసం ఈ నెలాఖరులోగా 165 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేయ నుందని, ఆ మేరకు పనులు ప్రారంభించేందుకు సంబంధిత ఏజెన్సీ నిర్వా హకులతో కూడా మాట్లాడినట్టు చెప్పారు. ప్రజలకు అవసరమైన అన్ని పనులను పూర్తి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఈ సందర్భంగా మంత్రి పునరుద్ఘాటించారు. మంత్రి వెంట మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.





# దిక్కుతోచని స్థితిలో కూటమి ప్రభుత్వ మంత్రులు



## బడ్జెట్ కేటాయింపుల్లో జరిగిన అన్యాయాల పై శాసనమండలిలో నిలదీసిన చంద్రశేఖర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 6)

బడ్జెట్‌లో ఉద్యోగులకు,పేద ప్రజలకు ఎలాంటి భరోసా దక్కలేదని ఏపీ శాసనమండలిలో కూటమి ప్రభుత్వం పై ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి నిప్పులు చెరిగారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందన్నారు. ముఖ్యంగా ఉద్యోగులకు ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున కూటమి నేతలు హామీలు గుప్పించారని.. అయితే ఈ రోజు బడ్జెట్‌లో ఉద్యోగులకు ఎలాంటి నిధుల కేటాయింపులు జరపకుండా వారిని ప్రభుత్వం నిలువునా దగా చేసిందన్నారు. ఉద్యోగులకు ఇస్తామన్న ఐఆర్, డీఏ, అమలు పీఎఫ్, ఏపీజీఎల్ఐ బకాయిలను క్లియర్ చేస్తామని.. ఎక్కడ బడ్జెట్ కేటాయింపుల లెక్కల్లో.. ఉద్యోగులకు ఎక్కడ హామీ దక్కలేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బడ్జెట్లో మార్పులు చేసి ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు దిశగా.. చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే 2004 సెప్టెంబర్ ఒకటికి ముందు ఏపీలో 11 వేల మంది ఉద్యోగుల నియామకం జరిగిందని వారందరికీ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం..సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పెన్షన్స్ స్కీమ్ అమలు చేయాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. 90% శాతం ప్రక్రియ పూర్తయిన 7 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను.. ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని కోరారు.. వారిని రెగ్యులరైజ్ చేసినప్పటికీ ప్రభుత్వం మీద చేయడంలో జాప్యం ఎందుకని..పీఆర్సీ అమలు చేసేందుకు.. కమిటీ వేస్తామని చెప్పి ఇప్పటివరకు కమిటీ వేస్తున్నట్లు ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడం ఉద్యోగులను మోసం చేయడమేనాన్నారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా వైసీపీ ప్రభుత్వం.. ఐఆర్, పీఆర్సీ అమలుచేసి ఉద్యోగులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్ లెక్కల్లో ఉద్యోగులకు సంబంధించిన చెల్లింపుల్లో రూ.8 కోట్ల రూపాయలను తగ్గించి చూపించారని ఇది ఎలా సాధ్యమని, ఉద్యోగులు కూడా దీనిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పీఆర్సీ, డీఏ బకాయిలు, ఎలాంటి ఆర్థిక భారం పడదని.. గత ప్రభుత్వంలో వారి వేతనాలను కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి గణనీయంగా పెంచారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులను పట్టించుకోని వారిని.. రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలకు సంబంధించి.. ఆరు క్వార్టర్స్ బకాయిలు చెల్లించాల్సి ఉందని.. వాటిని తక్షణమే చెల్లించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వ చర్యలు మూలంగా వాలంటీర్లు అందరూ రోడ్డున పడ్డారని.. వారందరికీ నిరుద్యోగ భృతి అందించడం.. లేదా వారికి ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆడబిడ్డ నిధి ఇస్తామని అటు మహిళలను కూడా ఈ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.

గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆసరా చేయూత పథకాలతో.. మహిళలను ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. తక్షణమే కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేసి.. మహిళలను ఆదుకోవాలని కోరారు. 2023-24 ఏడాదిలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అన్ని పథకాలను అమలు చేసి కూడా..కేవలం 73 వేల కోట్ల రూపాయలు మాత్రమే అప్పులు చేస్తే..2024-25 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం ఎలాంటి పథకాలు అమలు చేయకుండా 98 వేల కోట్ల రూపాయల అప్పులు చేసిందని ఆరోపించారు.అలాగే 2025-26 కు 1 లక్ష 4 వేల కోట్ల రూపాయల అప్పును బడ్జెట్లో చూపడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# నేటి మహిళలు ముందడుగు వేయాలి





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 6)

మండలంలోని చెన్నిపాడు గ్రామంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు వై.సత్యవతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం జరిపారు. ఆమె మాట్లాడుతూ 115 సంవత్సరాల క్రితం శ్రామిక మహిళ కార్మిక వర్గం పోరాడి తమ హక్కులు సాధించుకున్న రోజు అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం. స్త్రీ అభివృద్ధికి అవరోధం బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, ప్రేమించిన యువతిపై పైశాచిక యాసిడ్ దాడులు, బూజు పట్టిన పితృస్వామ్య భావజాల బంధనాలను సేదించుకుంటూ నేటి మహిళలు ముందడుగు వేయాలని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అనే సూచించారు. ఈ కార్యక్రమంలో కొండేపి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ఎం.పోలమ్మ, హై స్కూల్ హెడ్మాస్టర్ వి వేణుగోపాల్, పిటి టీచర్ రత్తమ్మ, బ్రహ్మయ్య టీచర్, ఉపాధ్యాయులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# వెన్న కుటుంబానికి అండగా ఉంటాం

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 6)

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన క్షేత్ర సహాయకుడు వెన్న వెంకటరెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే, రాష్ట్ర వైఎస్ఆర్సిపి ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన వెన్న వెంకటేశ్వర రెడ్డి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబానికి వైఎస్ఆర్సిపి తోడ్పాటు అందిస్తుందని ఆ కుటుంబాన్ని ఆదుకోవడంలో తాము నిత్య ముందు ఉంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. చిన్నారులు చక్కగా చదువుకొని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. వారి ఉన్నతకి తన స్వచ్ఛందంగా తోడ్పాటు అందిస్తానని ఈ సందర్భంగా కుటుంబానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దంతా కిరణ్‌గౌడ్, ఏకుల ముసలారెడ్డి, కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# హత్య కేసులో నలుగురు ముద్దాయిలకు జీవిత ఖైదు

## రూ.60,000లు జరిమానా విధించిన 3వ అదనపు జిల్లా జడ్జి

## నిందితులకు శిక్ష పడటంలో సమర్ధవంతముగా విధులు నిర్వహించిన పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించిన ఎస్పీ ఎ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, మార్చి 6)

చీమకుర్తి మండలం కెవి అగ్రహారం గ్రామానికి చెందిన వాడపల్లి రమణయ్య క్రేన్ ఆపరేటర్ అను వ్యక్తి అదే గ్రామానికి చెందిన 1వ ముద్దాయి తొట్టెంపూడి వెంకటేశ్వర్లు (బుల్లోడు) యొక్క భార్యతో అక్రమ సంబంధం కలిగి వున్నట్లు, సదరు విషయమై ఏ1 ముద్దాయి తన భార్యను పుట్టింటికి పంపించగా ఆమె తన పుట్టింట్లో ఉంటూ మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు, సదరు విషయమై వి రమణయ్యపై మద్రిపూడి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదైంది. ఆ కేసులో 1వ ముద్దాయి, మృతుడు రమణయ్యతో రాజీ చేసుకొని, తదుపరి తన భార్య మరణానికి కారణమైన వ్యక్తిని (రమణయ్యను) చంపవలెనని తన కుటుంబ సభ్యులతో మాట్లాడుకొని నిర్ధారించుకొని ఒక పథకం ప్రకారం 04.05.2018 రాత్రి సుమారు 9 గంటల ప్రాంతములో చీమకుర్తి నుండి కె.వి. అగ్రహరంనకు తన మోటారు బైకుతో వెళ్ళుచుండగా చీమకుర్తి క్రైస్తవ స్మశాన వాటిక వద్ద రమణయ్య తను తన మొబైల్‌లో మాట్లాడుచుండగా ముద్దాయిలైన తొట్టెంపనూడి వెంకటేశ్వర్లు, తొట్టెంపూడి రాంబాబు, కాకి రాము, టి.బాలకృష్ణ అనువారలు మృతుడు వాడపల్లి రమణయ్యపై దాడి చేసి రమణయ్యను చాకుతో గొంతుకోసి చంపినట్లు, సదరు సంఘటనపై వాడపల్లి యలమంద చీమకుర్తి పోలీస్ స్టేషన్ నందు రిపోర్టు ఇవ్వగా, సదరు కేసును ఒంగోలు రూరల్ సి.ఐ. యం.మురళీ కృష్ణ దర్యాప్తు ప్రారంభించగా తదుపరి విచారణ ఒంగోలు ట్రైనీ ఐ.పి.యస్. సుమిత్ గరుడ్ కేసు దర్యాప్తు చేసి చార్జిషీటు దాఖలు చేశారు. అనంతరం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.ప్రశాంతికుమారి ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్ట్ లో సమయానుసారం హాజరు పరుస్తూ ప్రకాశం జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పటిష్టమైన గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థ వంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితులపై నేరనిరూపణ చేసినందున 06.03.2025 న గౌరవ ఒంగోలు మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి డి రాములు నిందితులకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ.15000లు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. సదరు కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్ట్ లో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితుడు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# నగరంలో పలు ప్రాంతాల్లో అధికారుల తనిఖీలు

## ప్లాస్టిక్ వ్యర్థముల నియంత్రణకు చర్యలు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 6)

ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు వారి ఆదేశాల మేరకు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2016ను అనుసరించి ప్రభుత్వ ఆదేశాల మేరకు నిషేదింపబడిన ప్లాస్టిక్ వస్తువులు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం, ప్లాస్టిక్ వ్యర్థముల నియంత్రణకు ఈ నెల 6వ తేదీన ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నగరంలోని కొన్ని ప్రాంతములలో భోజన హెూటల్స్, తినుబండారు యొక్క దుకాణములు, టిఫెన్ హెూటల్స్, బేకరీలు, సీట్ మార్చ్ మొదలగు వాటిని పారిశుధ్య అధికారులు ఐదు టీములుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదించబడిన 120 మైక్రాన్స్ లోపు ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ టీ కప్పులు, కరీ పాయింట్లు, సాంబారు, కూరలు పార్సిల్‌కు వాడే 120 మైక్రాన్స్ తక్కువగా ఉన్న ప్లాస్టిక్ కవర్లను కమీషనరు, అసిస్టెంట్ కమీషనరు , శానిటరీ సూపర్ వైజర్, శానిటేషన్ అండ్ ఇన్విరాన్‌మెంట్ సెక్రటరీ తనిఖీ చేశారు. నియమాలను ఉల్లంగించిన వ్యాపారస్తులపై సుమారు 25 కేజీల ప్లాస్టిక్ కవర్లు, ఇతరములను స్వాధీనము చేసుకొని వారిపై మొదటి తప్పుగా హెచ్చరిక చేసి అపరాధ రుసుము విధించి రూ.8,500లు నగదు రూపేణ వసూలు చేశారు. సదరు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం, ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు నగర ప్రజలకు పత్రిక ప్రకటన ద్వారా అవగాహన కల్పించాలని మున్సిపల్ అధికారులు కోరారు.

# నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

## ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 6)

ప్రకాశం జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్ కాపాడుట, నేరాలు , ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాలకు కామేపల్లి గ్రామానికి చెందిన ఏల్లూరు రాంబాబు అనే వ్యక్తి గురువారం ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ కి అత్యాధునిక సాంకేతికత కూడిన డీజేఐ ఏఐఆర్3ఎస్ డ్రోన్ కెమెరాను అందజేశారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్‌ను బహూకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ పోలీస్ శాఖ తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. డ్రోన్‌ను జరుగుమల్లి పోలీస్ స్టేషన్‌కు జిల్లా ఎస్పీ అందజేశారు. జిల్లాలో నేరాలను నియంత్రించే చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై మారుమూల ప్రాంతాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు 30 డ్రోన్లను వినియోగిస్తున్నామని ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు, ప్రతి పోలీసు స్టేషను పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు/నిశిత ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ విఐపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు 30 డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాస రావు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, జరుగుమల్లి ఎస్ఐ మహేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

# 14న జరగబోవు జనసేన పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 6)

పిఠాపురంలో 14న జరగబోయే ఆవిర్భావ సభకు ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ ఆదేశాల మేరకు మండలములోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని జనసేన పార్టీ మండల నాయకులు ఎలమందల మాల్యాద్రి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ పార్టీ అధ్యక్షుల నియామకం

**ప్రకటించిన డిసిసి అధ్యక్షుడు షేక్ సైదా**
**త్వరలో జిల్లా కమిటీ, వివిధ అనుబంధ సంఘాల కార్యవర్గాల ఏర్పాటు**
**జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు త్వరలో రోడ్ మ్యాప్**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 6)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆమోదం మేరకు ప్రకాశం జిల్లాలోని వివిధ మండల, పట్టణ పార్టీ అధ్యక్షులను డిసిసి అధ్యక్షులు షేక్ సైదా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రకటించారు. షర్మిలా రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవడానికి సమిష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లా ప్రజల ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేయాలి అని ఈ సందర్భంగా నూతన మండల, పట్టణ అధ్యక్షులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ కమిటీ ఛైర్మన్ , దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కైపు వెంకట కృష్ణా రెడ్డి, సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త పాలపర్తి విజేష్ రాజ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మన్నం ప్రసన్న రాజు, జిల్లా పార్టీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి తెలగతోటి సుధీర్ వర్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి వడ్డు సతీష్, పొదిలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొట్టు వరప్రసాద్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఈమని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు వివరాలు**

దర్శి టౌన్ – సిరిమల్లె పొలేష్, దర్శి రూరల్ – కరిపిరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, కురిచేడు – షేక్ చాంద్ మీరా వలి, దొనకొండ – రామి రెడ్డి శివారెడ్డి, తాళ్ళూరు – కుకట్ల వీర బ్రహ్మం, ముండ్లమూరు – మారం కోటిరెడ్డి, చీమకుర్తి టౌన్ – కొప్పుల శివ శంకర్, చీమకుర్తి రూరల్ – వేల్పుల వెంకటేశ్వర్లు, సంతనూతలపాడు – దుంపా యలమందరెడ్డి, మద్దిపాడు – కొణిజేటి గురు బాబు, నాగులుప్పలపాడు – తెలగతోటీ యెజ్రా అలియాస్ అజయ్, ఒంగోలు – తేలగతోటి బుజ్జి, కొత్తపట్నం – ఎన్.వెంకటేశ్వర్లు, మద్రిపూడి – గుంటూరు వెంకటరావు, కొండేపి – గుంటుపల్లి శ్రీనివాసరావు, సింగరాయకొండ – ఎస్కే రసూల్, మార్కాపురం – సయిాద్ ఇమ్రాన్, మార్కాపురం రూరల్ – యు. రమేష్, తర్లుపాడు – పి. జీవయ్య, కొనకనమిట్ల– నిసనం ఇమ్మనుయేలు , పొదిలి టౌన్ – ముల్లా జిలానీ, పొదిలి రూరల్ – కొట్టు వరప్రసాద్, గిద్దలూరు టౌన్ – ఎం. సత్యనారాయణ, రాచర్ల – షేక్ జమాల్, కంభం – కొల్లా గోపాల్, బేస్తవారిపేట – దూదేకుల రేహమతుల్ల, పామూరు – శ్యవల మీరావలి, హెచ్ఎం పాడు – తలసాని కోటేశ్వరరావు, వెలిగండ్ల – నడవా అంజయ్య, సిఎస్ పురం – షేక్ హజరత్..




## నూతన మండల కన్వీనర్‌గా ముసలారెడ్డి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 6)

యర్రగొండపాలెం మండల నూతన మండల కన్వీనర్‌గా ఏకుల ముసలారెడ్డి ఎంపికయ్యారు. ఈ మెయిల్ రాష్ట్ర అధిష్టానం ఆయనని ఎంపిక చేసినట్లు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ముసలారెడ్డిని మండల ప్రజానీకం స్థానిక నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని రానున్న రోజులలో మండలంలో పార్టీని ఉన్నత స్థానంలో నిలుపుతానని తెలిపారు. అలాగే తనకు మండల పదవికి మద్దతు తెలియజేసిన ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే, రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ , రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## పులికాట్ సరస్సు గురించి అసెంబ్లీలో ప్రస్తావించిన నెలవల విజయ శ్రీ



(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, మార్చి 6)

దేశంలో అతిపెద్ద సరస్సులో పులికాట్ అతి ముఖ్యమైనది అని చెప్పుకోవడానికి గర్వంగా ఉంది అని నెలవల విజయశ్రీ అసెంబ్లీలో ప్రస్తావించారు. ఈ పులికాటు సరస్సు కి నీరు కాలంగి నది ద్వారా చేరుతుంది ఈ మూడు మండలాల్లో తడ సూళ్లూరుపేట దొరవారి సత్రం 75 కిలోమీటర్ల దూరంలో సముద్రంలో చేరుతుంది. ఈ నీరు కాలంగి నదిలో చేరడం వల్ల మంచినీరుగా ఉన్న నీరు ఉప్పునీరుగా మారిపోతున్నాయి. 2015 గ్రాయిన్స్ వాటంబేడు దగ్గర నిర్మించారు. అదే భూగర్భ జలాల వల్ల మొత్తం పూడిపోయింది. తాగునీటికీ సుమారు ఆ తిరువుగా ఉన్న ప్రాంతాల్లో సుమారు 30 వేలు మందికి పైగా బాధపడుతున్నారు. దీనికి సంబంధించి చెక్ డ్యాము ను ప్రవేశ పెట్టవలెనని ఇరిగేషన్ వారికి వినిపించాము. మాకు అధికారులు సహకరించాలని కోరారు.

## భూ అక్రమదారులపై చర్యలు తీసుకోండి

**నియోజకవర్గంలోని పలు సమస్యల పై శాసనసభలో మాట్లాడిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**
**భూ అక్రమాలపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఇంటూరికి వివరణ ఇచ్చిన మంత్రి అనగాని సత్యప్రసాద్**




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 6)

అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో కొన్ని దశాబ్దాలుగా ఉన్న గర్భకంద్రిక భూముల సమస్యకు పరిష్కారం చూపిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కందుకూరు నియోజకవర్గ ప్రజల తరఫున తొలుత ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. లింగసముద్రం మండలం పెద్దపవని గ్రామంలో 493/1 సర్వే నెంబర్‌లో ఉన్న గ్రామ కంఠం భూమిని గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు అప్పటి పంచాయతీ సెక్రెటరీతో 493/1ఏ తప్పుడు సర్టిఫికెట్లు పొంది సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అది ముస్లిం కమ్యూనిటీకి చెందిన పీర్ల చావిడి స్థలం. దానిపై తగు విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. లింగసముద్రం మండలం పెద్దపవని గ్రామంలో 7.88 ఎకరాల ఇనాం స్థలంను వైసీపీ జెడ్పీటీసీ సభ్యుడు చెన్ను ప్రసాద్ ఆక్రమించుకొని భూ రికార్డులు ఎక్కించుకున్నారని, దీనిపై విచారణ జరపవలసిందిగా కోరారు. అదేవిధంగా లింగసముద్రం మండలం యర్రరెడ్డిపాలెం గ్రామంలో అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రజలకు నూతనంగా ఇల్లు నిర్మించుకొనుటకు నివాస స్థలాల రిజిస్ట్రేషన్స్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల నందు ప్రస్తావించారు..ఈ విషయంపై అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పిన పొజిషన్ సర్టిఫికెట్‌ను గత వైసిపి ప్రభుత్వంలో ఇచ్చారు.. దీనిపై ఇప్పటికే కోర్టులో కేసు వేసి ఉంది. పొజిషన్ సర్టిఫికేట్, రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై తప్పకుండా శాఖపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి అనగాని తెలియజేశారు.

## లుంజల వారి నూతన గృహ ప్రవేశంలో మాజీ ఎమ్మెల్యేలు

**కేపీ కొండారెడ్డి, అన్నా రాంబాబు, జంకె వెంకటరెడ్డి**





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం,మార్చి 6)

పట్టణంలోని స్థానిక ఎన్ ఎస్ నగర్‌లోని మాజీ ఎంపీపీ మాలకొండయ్య హేమలతల నూతన గృహప్రవేశ కార్యక్రమం గురువారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యేలు కుందూరు కొండారెడ్డి, జంకె వెంకటరెడ్డి, అన్నా రాంబాబులు పాల్గొని రిబ్బన్ కట్ చేసి నూతన గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన గృహంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం మాల కొండయ్య దంపతులు కేపీ కొండారెడ్డి, జంకె వెంకటరెడ్డి, అన్నా రాంబాబులను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ గృహ ప్రవేశ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, బంధువులు సన్నిహితులు, స్నేహితులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

## జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 6)

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు వ్యవసాయ అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్–2025 అమలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో అమలు చేయాల్సిన కార్యక్రమాలను ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మాలకొండయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ, డి ఆర్ డి ఏ అధికారులు కీలక భూమిక పోషించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు అవగాహన కల్పించి వారి ద్వారా భూమి సారవంతానికి అవసరమయ్యే నవధాన్య విత్తనాలను ఉత్పత్తి చేసి రైతులకు సరఫరా చేసేలా తోడ్పాటు అందించాలని రైతు సాధికార సంస్థ సభ్యులు, మండల వ్యవసాయ అధికారులు, ఏపీఎంలకు సూచించారు. ఎంత మేర విత్తనాల అవసరమో ముందుగా నిర్ధారించుకుని ఆ మేరకు మాత్రమే ఉత్పత్తిని చేయాలని సూచించారు. నవధాన్య విత్తనాల ద్వారా కలిగే భూమి సారవంతం, అధిక దిగుబడి, ఆరోగ్యకర పంటల ఉత్పత్తి మొదలైన ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలని సూచించారు. అలాగే పెరటి తోటల పెంపకంపై ఆసక్తిగల మహిళలను గుర్తించి వారికి అవసరమైన విత్తనాలు, సాంకేతిక సహకారాన్ని అందించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయానికి అవసరమయ్యే మట్టి పనులను ఉపాధి హామీ ద్వారా చేపట్టేందుకు వ్యవసాయ అధికారులు, ఏపీఎంలు ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన పనులను గుర్తించి నివేదిక పంపితే వెంటనే మంజూరు ఉత్తర్వులు ఇస్తామని చెప్పారు. ఉద్యానవన పంటల పెంపకానికి సబ్సిడీతో మొక్కలు ఇస్తున్నామని, ఆసక్తిగల రైతులు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. మండల, స్థాయిలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ అమలుపై అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలకు, రైతులకు వివరించి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా కలిగే లాభాలను తెలిపే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో ఉత్తమ ఫలితాలు సాధించిన రైతులు వరలక్ష్మి, కళావతి, సుబ్బమ్మ, రామ్మోహన్, వెంగల్ రెడ్డిని జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మాలకొండయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, డిఆర్డిఏ, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# ఏకేయూలో యూత్ పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

## కార్యక్రమంలో పాల్గొన్న విసి, రిజిస్ట్రార్ తదితరులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 6)

కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిపాలనా భవనం ముందు ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోస్టర్‌ను ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి గురువారం లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువతీ, యువకుల భాగస్వామ్యం ఎంతో అవసరమని, మారిన కాలానికి అనుగుణంగా యువత తమ మేధా సంపత్తితో భారతావనిని ప్రపంచం లోని అన్ని దేశాల కంటే ప్రతి రంగం లోనూ ముందుకు తీసుకొని వెళ్లాలని ఆయన అన్నారు.ముఖ్యంగా యువత యూత్ పార్లమెంట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్‌లో ముందుకు సాగాలని, నేడు దేశానికి యువత అవసరం ఎంతో ఉందని, ప్రకాశం జిల్లాలోని యువత ఈ సదవకాశాన్ని వినియోగించు కొని దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు పేర్కొన్నారు. విక్రమ సింహపురి యూనివర్శిటీ నందు జరిగే యూత్ పార్లమెంట్ పోటీలలో 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ఉన్నటువంటి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిధిలో గల యువత పాల్గొనవచ్చునని, అయితే ఈ పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి కలిగిన యువతీ, యువకులు ముందుగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మై భారత్ పోర్టల్ నందు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అదే విధంగా ఒక్క నిమిషం కాలం నిడివి కలిగిన "వాట్ డస్ వికసిత్ భారత్ మీన్ టూ యూ " అనే అంశం పైన వీడియో తీసి మార్చి 9వ తేదీ అర్ధరాత్రి 12 గంటల లోపు అప్లోడ్ చేయాలని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ యువతీ యువకులకు సూచించారు. యూత్ పార్లమెంట్ పోటీలలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ విద్యార్థులు, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన యువతీ యువకులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి దేశ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనే విధంగా సమాయత్తం కావాలని పలువురు వక్తలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రకేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, నెహ్రూ యువ కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ కమల్ షా, సహాయ ఆచార్యులు డాక్టర్ ఉబ్బా ఈతముక్కల, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, ఏకేయూ బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా వారోత్సవాలలో మాతృమూర్తులకు సన్మానాలు

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 6)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని స్థానిక భీమవారిపాలెం పార్కులో బండ్రెడ్డి రజిని ఆధ్వర్యంలో మాతృమూర్తులైన మహిళలకు పాద సేవ చేసుకొని వారికి పండు తాంబూలంతో పాటు పట్టు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రజని మాట్లాడుతూ మహిళలందరూ ముందు రోజుల్లో ఎన్నో మంచి మంచి కార్యక్రమాల్లో పాల్గొని సమాజ సేవ చేయాలని, మహిళల ద్వారానే ఏ సేవ అయినా ఏ కార్యక్రమమైనా ముందుకు సాగుతుందని మహిళ నడుము బిగిస్తే ప్రపంచానికే ఎనలేని శక్తి వస్తుందని బండ్రెడ్డి రజిని అన్నారు.






# వ్యవసాయ, పాడి, మత్స్య సహకార సంఘాలను పటిష్టపరచాలి



## జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 6)

జిల్లాలోని వ్యవసాయ , పాడి , మత్స్య సహకార సంఘాలను పటిష్టపరిచి సభ్యులకు మరింత మెరుగైన సేవలందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ కోరారు. గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సహకార రంగం ద్వారా ఇప్పటివరకు సాధించిన అభివృద్ధిని జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విజన్ డాక్యుమెంట్లో సూచించిన విధంగా 'సహకారం ద్వారా సమృద్ధి' స్ఫూర్తిగా సహకార సంఘాలను బలోపేతం చేయాలన్నారు. కంప్యూటరీకరించిన వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో మాన్యువల్ విధానంలో లావాదేవీలు నిర్వహించరాదని కేవలం ఆన్లైన్ ద్వారా మాత్రమే నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా పిఏసిఎస్ సంఘాలు కవర్ చేయని గ్రామ పంచాయతీల్లో నూతనంగా బహుళ ప్రయోజన పిఏసిఎస్ సంఘాలు, పాడి, మత్స్య సహకార సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవా లన్నారు. అలాగే అర్హత కలిగిన అన్ని పిఏసిఎస్ లలో పెట్రోల్ బంకులు ఎల్పిజి గ్యాస్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లా లోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాల ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలన్నారు. సహకార సంస్థలు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఎలా సహాయపడతాయో తెలియజేసే విధంగా రూపొందించిన అంతర్జాతీయ సహకార సంవత్సరము 2025 కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిసిసి బ్యాంకు సీఈవో శ్రీనివాసరావు, నాబార్డ్ డీడీఎం డాక్టర్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగేశ్వరరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఆటపాటలతో సందడి చేసిన అంగన్‌వాడీలు





(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 6)

స్థానిక తెలుగు వీధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆట,పాటలతో సందడి చేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అంగన్వాడి కార్యకర్తలు గురువారం స్త్రీ శక్తి, మహిళ సాధికరతపై అవగాహన కలిగిస్తూ లెమన్ అండ్ స్పూన్, కుర్చీలాట తదితర ఆటలాడి అలరించారు. మహిళల హక్కులను, బాధ్యతలను వివరిస్తూ జీవన నైపుణ్యాల మెలకువలను వివరించారు. ఆట,పాటల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగ చెంచులక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మార్చి 6)

మండలంలోని మల్లపాలెం గ్రామంలోని మోర్తాల వారి వివాహ వేడుకల్లో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ గురువారం పాల్గొని వధువును ఆశీర్వదించారు. ఆయన వెంట స్థానిక నాయకులు జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరీ కొర్లకుంట జానకి రఘు, మల్లపాలెం ఎంపీటీసీ లింగంగుంట్ల రాములు, మల్లపాలెం సర్పంచ్ రమణరెడ్డి, చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణరెడ్డి, నాయుడుపాలెం సర్పంచ్ కోటిరెడ్డి, సీనియర్ నాయకుడు కుందూరు ఉమామహేశ్వరరెడ్డి, భూమిరెడ్డి సుబ్బారెడ్డి, బసివిరెడ్డి, యర్రగొండపాలెం, పెద్దరావీడు నాయకులు అన్నారు.



# భారీ కుంభకోణానికి తెరలేపిన వైసీపీ ప్రభుత్వం



## రేషన్ మాఫియా పై అసెంబ్లీలో ఎమ్మెల్యే దామచర్ల గళం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 6)

వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన రేషన్ మాఫియా పై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు గురువారం అసెంబ్లీలో గళం విప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతుల నుండి 50 లక్షల టన్నుల బియ్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రీసైక్లింగ్ చేయడం ద్వారా 30 లక్షల టన్నుల బియ్యం వచ్చాయని, వాటిని ఎఫ్సీఐ గోడౌన్లలో నిల్వ ఉంచాలని తెలిపారు. అయితే ఎక్కడ ఎంత ఉంచారు ఎక్కడ లెక్కలు లేవన్నారు. ఎఫ్సీఐ గోడౌన్లలో బస్తా ధాన్యం నిల్వకు రూ.5 వసూలు చేస్తున్నారని, ప్రైవేటు గోడౌన్లలో కేవలం రూ.4.25 వసూలు చేస్తున్నారని, 75 పైసలు మిగులుతుందనే పేరుతో ప్రైవేట్ గోడౌన్లలో ధాన్యాన్ని గత ప్రభుత్వం ఇష్టారీతిన ఉంచి భారీ కుంభకోణానికి తెర లేపారన్నారు. కాకినాడ పోర్టులో 4,000 బస్తాలు, మచిలీపట్నంలో 4,840 టన్నులు బియ్యం మాయమయ్యాయి అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయా కాలంలో కాకినాడ పోర్టు సందర్శనకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లినా, అధికారులు దుమ్మా కొట్టారని పేర్కొన్నారు. జరిగిన అవినీతి పై వేసిన సిట్ ద్వారా దర్యాప్తు వేగవంతం చేయాలని కోరారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com